
సూర్య
www.suryaa.com
బుధవారం 27, మార్చి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు



# వైభవంగా వెంకటేశ్వరుని కళ్యాణం

- ఆలయానికి తగ్గిన వెలుగులు....
- అన్నదానం అట్టర్ ప్లాప్..
- అన్న ప్రసాదం కోసం బారులు తీరిన భక్తులు..
- ఏర్పాటల్లో నిర్లక్ష్యం ..





2 లో..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - మండల కేంద్రంలోని వైష్ణవాలయం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరునికి తిరు కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.. కళ్యాణానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ బేల్‌సింగ్ పట్టువస్త్రాలు, తలంబ్రాలను అందజేశారు.

## మానవత్వం చాటుకున్న చేయూత ట్రస్ట్



3 లో..

## చిన్నారులపై కుక్కల దాడి

-భయాందోళనలో గ్రామస్తులు



3 లో..

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత



2 లో..

# పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా




మిగతా 2 లో....

# మద్యం, నగదు అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు



2 లో..

# వైభవంగా వేంకటేశ్వరుని కళ్యాణం



అర్చకులు స్వామివారి కల్యాణాన్ని మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు కళ్యాణ ప్రాముఖ్యత వివరిస్తూ జరిపించారు. బ్రహ్మోత్సవాలు ఆరు రోజులపాటు ఘనంగా జరిపిస్తున్నామని విచ్చేసే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ అధికారులు ప్రకటనలకే పరిమితం అయ్యాయని, వచ్చిన భక్తుల పట్ల ఆలయ అధికారుల నిర్లక్ష్య ధోరణితో అగసాట్లు పడ్డామని ఆవేదన చెందుతున్నారు. బ్రహ్మోత్సవాల్లో ఆలయాన్ని మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతులు ఏర్పాటు చేశామన్నారే తప్ప, ఆలయంపై విద్యుత్ వెలుగులు తగ్గిన లోటు ఆలయ అధికారులకు కనిపించలేదా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు.....

**- అన్నదానం అట్టర్ ప్లాప్**

కలియుగ దైవం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో అన్న ప్రసాదం తీసుకోవడానికి భక్తులు పోటెత్తుతూ ఉంటారు. ఆలయ సిబ్బంది అన్న ప్రసాదం పేరిట భక్తుల నుండి విరాళాలు గట్టిగా సేకరించి ఏర్పాటులో మాత్రం నిర్లక్ష్య ధోరణి చూపిస్తున్నారు. మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ సిబ్బంది- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్న ప్రసాదం కోసం వచ్చిన భక్తులకు నిరాశే మిగిలింది. అన్న ప్రసాదం తీసుకోవడానికి వచ్చిన భక్తులు గంటల తరబడి బార్లు తీరాల్సిన పరిస్థితి ఏర్పడి నిరుత్సాహంగా చాలామంది భక్తులు వెను తిరగడం గమనార్హం. సుమారు పదివేలమంది అంచనాతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఒకే ఒక స్టాల్ ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని భక్తులు ఆవేదన చెందుతున్నారు. అన్న ప్రసాదం పేరుతో భక్తులను తీవ్ర మనోవేదనకు గురిచేశారని ఆరోపిస్తున్నారు. ఆలయ సిబ్బంది పర్యవేక్షణ లోపం, ఉత్సవకమిటీ నిర్లక్ష్యం వాళ్ళనే అన్నదానం అట్టర్‌ప్లాప్ అయిందని, సుమారు లక్షల విలువ చేసే అన్నప్రసాద పదార్థాలు చెత్త పాలు అయిందని భక్తులు ఆవేదన చెందుతున్నారు. చరిత్ర కలిగి, కోట్ల విలువ చేసే భూమి ఉన్న బాలాజీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అధికారుల నిర్లక్ష్యం వల్ల లోటు పాట్లు జరుగుతున్నడంతో కుటుంబ సమేతంగా భక్తులు ఆలయానికి రావాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు విధులలో నిర్లక్ష్యంగా ఉన్న ఆలయ అధికారులపై చర్యలు తీసుకోవాలని, కుటుంబ సమేతంగా దేవాలయానికి విచ్చేసే భక్తులకు మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు. - ఆలయ మేనేజర్ పీవీ రవణను వివరణ కోరగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా అన్న ప్రసాద భక్తులకు కలిగిన అసౌకర్యాలపై విచారణ చేపడతామని, పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## మహిళా చట్టాలను పటిష్టంగా అమలు పరచాలి

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) - దేశంలో రోజు రోజుకు మహిళలపై పెరుగుతున్న దాడుల నేపథ్యంలో మహిళలకు రక్షణగా ఉండే



చట్టాలను పటిష్టంగా అమలు పరచాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కెచ్చెల కల్పన పేర్కొన్నారు. స్థానిక సిపిఐఎంఎల్ ప్రజాపంధా మాస్‌లైన్ కార్యాలయంలో నూప సరోజిని అధ్యక్షతన మంగళవారం పాల్వంచ డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధాని మోడీ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈ క్రమంలో మార్చి 1 నుండి 30వ తేదీ వరకు అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళపై జరుగుతున్న దాడులను అరికట్టి దోషులను కఠినంగా శిక్షించాలని, మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. బిజెపి మతోన్మాదం ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా రాబోయే ఎన్నికల్లో బిజెపిని దాన్ని బలపరిచే అన్ని పార్టీలను ఓడించాలని మహిళలకు పిలుపునిచ్చారు. మతం పేరుతో దేశాన్ని సర్వనాశనం చేసే బిజెపిని గద్దె దింపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కంగాల భూలక్ష్మి, కె లక్ష్మి, కె పద్మ, గోకినేపల్లి గంగ, తోడెం దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):
టేకులపల్లిలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని టేకులపల్లి పోలీసులు మంగళవారం సాయంత్రం పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు టేకులపల్లి సి ఐ సురేష్, ఎస్సై ఎస్కె సైదా రాహుఫ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి వాటర్ ట్యాంక్ రోడ్డులోని ఒక ఇంట్లో నిల్వ ఉంచిన సుమారు నాలుగున్నర కింటాలు రేషన్ బియ్యాన్ని పోలీసులు దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ట్రాలీలో పోలీస్ స్టేషన్కు తరలించారు. రేషన్ దుకాణాల వద్ద కొనుగోలు చేసి ఒక ఇంట్లో నిల్వ ఉంచారన్న సమాచారంతో దాడులు చేసి పట్టుకున్నట్లు తెలిసింది.

# పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి




కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) - జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. మంగళవారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరంలో సంబంధిత అధికారులతో కలిసి ఎన్ఐసి వారు రూపొందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్లైన్‌లో పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, భద్రాచలం, అశ్వరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 962 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 9 ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్లు ప్రపోజల్ నిమిత్తం రాష్ట్ర ఎన్నికల అధికారికి పంపడం జరిగినది. మొదటి రాండమైజేషన్ ప్రక్రియలో భాగంగా1401 ప్రిసైడింగ్ అధికారులు,1401 సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 2827 ఓపిఓలును కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ డి.వేణుగోపాల్, ఎలక్షన్స్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, రంగాప్రసాద్, ఎన్ఐసి డిఐఓ సుశీల్‌కుమార్, డిఎల్ఎంటి పి.సాయికృష్ణ, ఎన్నికల సిబ్బంది నవీన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) - అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను బూర్గంపాడు పోలీసులు సోమవారం రాత్రి పట్టుకుని స్టేషన్ కు తరలించారు. ఎస్సై సుమన్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం (గొమ్మూరు) నుంచి అక్రమంగా ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తుండగా అందిన సమాచారం మేరకు ఎస్సై సుమన్ తన సిబ్బందితో దాడిచేసి ఆ ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలి

### - కార్మిక సమస్యలపై ఐ.ఎన్.టి.యు.సి వినతి పత్రం



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం సింగరేణి సత్తుపల్లి జే.వి.ఆర్ సి.హెచ్.పి ఉద్యోగుల ఆరోగ్యం, సంరక్షణను దృష్టిలో పెట్టుకొని ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు డి.వై.జియం సోమశేఖర్‌కి ఇంచార్జ్ ఫిట్ సెక్రెటరీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. జే.వి.ఆర్ సి.హెచ్.పిలో పనిచేసే ఉద్యోగుల కోసం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలని, ఉద్యోగుల పనివేళల్లో మార్పులు చేయాలని, ఉద్యోగస్తుల సంరక్షణ దృష్టిలో ఉంచుకొని అవసరం ఉన్న ప్రదేశాలలో కూలర్‌లు ఏర్పాటు చేయాలని, సి.ర్.సి ఏరియాలో మంచినీటి సౌకర్యం మరియు వాటర్ కూలర్ ఏర్పాటు చేయాలి. క్యాంటీన్ త్వరగా ప్రారంభించాలని, సి.హెచ్.పిలో దుమ్ము ధూళి ఎక్కువ ఉండటంవల్ల ఉద్యోగస్తులకు ప్రతి వారం మాస్కులు ఇప్పించాలని, సైలోలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు రెస్టాల్ ఏర్పాటు చేయాలని, ఉద్యోగస్తులు డ్యూటీ అనంతరం స్నానాలు చేయడానికి ప్రత్యేక స్నానా ఘట్టాలు ఏర్పాటు చేయాలని పలు సమస్యల పైన చర్చించడం జరిగింది. ఉద్యోగుల సమస్యలపైన డి.వై.జియం సోమశేఖర్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, నాయకులు నగేష్, రమేష్, ఈశ్వర్ చంద్రమౌళి, రాజమౌళి, శంకర్, మోహన్, కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్, చందు, రాజమౌళి, వెంకటేశ్వర్లు, యాకుబ్‌పాషా, ఇతర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుడు రాజేష్ మాతృమూర్తి మృతి

**- అంత్యక్రియలకు హాజరైన జిల్లా ప్రముఖులు.**







ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు సీనియర్, సూర్య పాత్రికేయుడు శనిగరపు రాజేష్ మాతృమూర్తి లింగమ్మ (95) అంత్యక్రియలకు జిల్లా ప్రముఖులు హాజరయ్యారు.నలుగురు కూతుర్లు ముగ్గురు కుమారులను కలిగి ఉన్న లింగమ్మ 95 సంవత్సరాల వయసులో సైతం రయ్ రయ్ మంటూ తిరుగుతూ ఉండే లింగమ్మ సోమవారం సాయంత్రం అనారోగ్యానికి గురై హఠాత్తుగా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందారు. ఇదే రాత్రి సొంత ఊరైన ఇల్లెందు లోగల జగదాంబ సెంటర్ కు ఆమె మృత దేహాన్ని తీసుకువచ్చారు. లింగమ్మ మృత్యువార్తను తెలుసుకున్న జిల్లా ప్రముఖులు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్, చైర్మన్ మడత వెంకట్ గౌడ్, టిడిపి ఇల్లందు నియోజకవర్గం కన్వీనర్ ముద్రగడ వంశీ ఆమె పార్థివ దేహానికి పూలమాలలంవేసి ఘనంగా నివాళులర్పించారు.నివాళులర్పించిన వారిలో సూర్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, భద్రాద్రి కొత్తగూడెం ఈనాడు సీనియర్ రిపోర్టర్ అడ్వకేట్ వాసు, కొత్తగూడెం వెలుగు స్టాఫ్ రిపోర్టర్ పి. రాజేందర్, సూర్య రిపోర్టర్ దాస్యం సురేంద్రబాబు, ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేష్, ప్రధాన కార్యదర్శి సరికొండ ప్రసాద్, ప్రచార కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ శేఖర్,విజ్ఞాన్, నటరాజ్,కిరణ్ ,కొత్త వెంకటేశ్వర్లు, చాగార్ల సంతోష్ కుమార్, సలీం, చారి, ఎల్.వీర మోహన్, టేకులపల్లి సూర్య రిపోర్టర్ దస్రు,కుమార్, శోభన్ బాబు, డానియల్,ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలం లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామ శివారులోని బ్రిడ్జి సమీపంలో సుమారు 50 సంవత్సరాలు వయసు కలిగిన గుర్తు తెలియని ఒక వ్యక్తి అపమారస్థితిలో ఉండటంతో ఆ వ్యక్తిని 108 అంబులెన్సులో ఖమ్మం జిల్లా పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంటకి మృతి చెందాడు. మృతుడి ఆచూకీ తెలిసిన వ్యక్తులు, బంధువులు ఉంటే 8712682045,8712682046 సెల్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్ తెలిపారు.

## బీఎస్పీ జిల్లా అధ్యక్షుడుగా గంధం మల్లికార్జున రావు నియామకం

**- రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్**



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్న్యూస్)- కొత్తగూడెం పట్టణంలోని గాజులరాజం బస్తీకి చెందిన సీనియర్ నాయకులు గంధం మల్లికార్జున్ రావు ను బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడుగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ నియమించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ రావు మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థి గెలుపునకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి బీఎస్పీ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. అదేవిదంగా నియోజకవర్గ, పట్టణ,మండల, గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. బీఎస్పీ నాయకులు,కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ బీఎస్పీ తరఫున పోటీ చేసే అభ్యర్థిని గెలిపించి పార్టీకి కానుకగా ఇస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడుగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కో-ఆర్డినేటర్ మాతాపురం బాలన్న,రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గంధం మల్లికార్జున రావును సాయి,నాగుల రవికుమార్,కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,యర్రంశెట్టి రాజేశ్వరి,కేతిని కుమారి తదితరులు అభినందించారు.

## శ్రీనివాసుని సన్మానించిన బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - నూతనంగా కేఓసి కి బదిలీపై వచ్చిన పిఓ నూతన ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాసుని బిసి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కోయగూడెం ఓపెన్ కాస్ట్లో ఆదివారం ఎస్ వి ఎస్ ఎన్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేఓసికి బదిలీపై వచ్చి నూతన ప్రాజెక్టు అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శ్రీనివాసును బీసీ అసోసియేషన్ ఆఫీసర్స్ మేనేజర్ సుమన్,కళ్లకశన్ రాజు,జనరల్ షిఫ్ట్ ఇంచార్జ్ లు రవికుమార్, కాంత కృష్, పిట్ కార్యదర్శి లీలకృష్ణ, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి, సర్వర్, రామస్వామి, షిఫ్ట్ ఇంచార్జు ముఖ్య నాయకులు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, అశోక్ కిషోర్ నవీన్ , భూక్యా నాగేశ్వరావులు కార్యక్రమంలో పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## చిన్నారులపై కుక్కల దాడి

**-భయాందోళనలో గ్రామస్తులు**



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) - మండల కేంద్రంలో కుక్కల దాడిలో చిన్నారులకు గాయాలైన సంఘటన మంగళవారం జరిగింది. దీనికి సంబంధించి బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రమైన బూర్గంపాడు లో కుక్కలు స్వైరవిహారం చేయడంతో రోడ్డుపై, ఇళ్ల ముందు ఆడుకుంటున్న ముగ్గురు చిన్నారులు, ఇద్దరు వ్యక్తులపై దాడిచేశాయి. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన చిన్నారులు, ఆ ఇద్దరు వ్యక్తులను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ఇదిలా ఉండగా విచ్చలవిడిగా కుక్కలు రోడ్లపైకి వచ్చి వాహనదారులు, వచ్చిపోయేవారిపై దాడులకు దిగుతున్నాయని, దీనిపై పంచాయతీ అధికారులు స్పందించి కుక్కలను నిర్మూలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మానవత్వం చాటుకున్న చేయూత ట్రస్ట్



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్) - మండల పరిధిలోని మోరంపల్లి బంజరు గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన గొల్లమందల రమణ గుండె జబ్బు వ్యాధితో బాధపడుతుండగా బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారు మంగళవారం ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. గొల్లవందల రమణ భర్త చనిపోయి చాలా సంవత్సరాలయింది. ఒంటరిగా ఉంటూ ఆదుకునేవారు వారు లేక రోజు కూలికి పోతే వచ్చే డబ్బులతో రెండు మూడు రోజులు పూట గడుపుకోవాల్సి వస్తుందనీ పూర్తిస్థాయిలో ఆరోగ్యం సహకరించక తెలిసిన చోట అప్పులు చేసి ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చిన పరిస్థితిలో ఉన్నాయి. ఆమె దాతల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో చేయూత ట్రస్ట్ స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు విద్య వైద్య రంగాలను ఎంచుకొని సహాయ సహకారాలు అందిస్తూ చేయూత ట్రస్ట్ చేస్తున్న సేవలకు పలువురు అభినందిస్తున్నారు. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో చేయూత ట్రస్టు ఆర్థిక సహాయం చేయడమే కాకుండా తెలిసినవారిని పలువురు చేత ఆర్థిక సహాయం అందించడంలో ముందుండి అందిస్తున్న సేవలు పై చేయూత ట్రస్ట్ వారి పై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరి కొంతమంది దాతలు గుండె జబ్బు వ్యాధితో బాధపడుతున్న గొల్లమందుల రమణ కి ఆర్థిక సాయం అందించి ప్రాణాన్ని కాపాడాలని ఆమె వేడుకుంటుంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కే. వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ కే నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, ట్రెజరరీ పుట్టి రాజేష్, సహాయ కార్యదర్శి గాది నర్సిరెడ్డి, కార్యవర్గ సభ్యులు కైపు రామచంద్రారెడ్డి, కామిరెడ్డి వెంకటరెడ్డి, సెనగ మల్లేశ్వరరావు, కైపు చిన్న నాగిరెడ్డి, కైపు వెంకట నాగిరెడ్డి, బి.వెంకటరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భవాని, ఎస్సీ కాలనీ యూత్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో డార్మెంటరీ రూముల పుననిర్మాణం

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - సమారిటర్న్ ఫర్ ది నేషన్ ఎన్జిఓ సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల డార్మెంటరీ ఐదు రూములను రూ 1లక్షతో పునర్మించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ ఫౌండర్ రామ్ కుమార్ వారి టీం సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవా సింగ్, ఉపాధ్యాయులు బాలు, బాబురావు, రమేష్, రమేష్, హరిలాల్, సీతారాం, రూప్ల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం ఏరియా రికార్డ్స్ పరంపర

**- 135.16 లక్షల టన్నులు సాధించి సరికొత్త రికార్డును నమోదు**
**- కొత్తగూడెం ఏరియా జిఎం**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం ఏరియా 2019-20 ఆర్థిక సంవత్సరంలో నెలకొల్పిన 134.56 లక్షల టన్నుల అత్యధిక ఉత్పత్తి రికార్డును ఈ నెల 25 నాటికి 135.16 లక్షల టన్నులు సాధించి సరికొత్త రికార్డును నమోదు చేసినట్లు కొత్తగూడెం ఏరియా జిఎం షాలెంరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అత్యున్నత రికార్డు ఇటు కొత్తగూడెం చరిత్రలోనే కాకుండా సింగరేణి కంపెనీ చరిత్రలోనే అత్యధిక ఉత్పత్తి చేసిన ఏరియాగా చరిత్ర సృష్టించిందన్నారు.. అటు ఉత్పత్తిలోనే కాకుండా బొగ్గు రవాణాలో కూడా ఈ ఆర్థిక సంవత్సరమునకు నిర్దేశించిన 150 లక్షల టన్నులకు గాను ఈ నెల 25 నాటికి 150.06 లక్షల టన్నులు రవాణా చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఇందులో భాగంగా జెవిఆర్ సి.హెచ్.పికి ఈ ఆర్థిక సంవత్సరమునకు నిర్దేశించిన 100 లక్షల టన్నులు బొగ్గు రవాణాకు గాను 100.28 లక్షల టన్నులు అనగా 2494 రేకుల బొగ్గు రవాణా ద్వారా రవాణా చేసి దాని సామర్థ్యాన్ని అధిగమించడం జరిగిందన్నారు. కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించుటలో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం దిశ నిర్దేశాలతో, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వరరెడ్డి సలహా, సూచనలతో లక్ష్యాలను సాధించడం జరిగింది. ఈ లక్ష్యసాధనలో భాగస్తులు అయినటువంటి ఉద్యోగులకు, అధికారులకు, యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరం ( 2024-25)కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 157.50 లక్షల టన్నులను కూడా రక్షణతో కూడిన ఉత్పత్తి, రవాణా సాదించి కంపెనీ పురోగాభివృదికి కృషిచేయాలని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రసాద్ రెడ్డికి ఎంపీ టికెట్ ఇవ్వాలి

**- శివాలయంలో పూజలు నిర్వహించిన ఆవు నూరి గణేష్**



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్) - ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా పొంగులేటి ప్రసాద్ రెడ్డిని అధిష్టానం గుర్తించి ఎంపి టికెట్ కేటాయించాలని స్థానిక శివాలయంలో పిఎస్ఆర్ ఖమ్మం జిల్లా నాయకులు ఆవు నూరి గణేష్ ఆధ్వర్యం లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడైన ప్రసాద్ రెడ్డిని గెలిపించినట్లయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా రథసారథి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఖమ్మం జిల్లాని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు ఆవునూరు గణేష్ తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు సుమిత్ కోరి మండల నాయకులు పోడుగు రాంబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు కొండూరు రాజీవ్ గాంధీ, అయిత అయ్యప్ప, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాజశేఖర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తిలో ముఖ్యమైప యంత్రాల పని సామర్థ్యాన్ని వినియోగించాలి

**- ఎప్పటికప్పుడు యంత్రాల పనితీరును తనిఖీ చేయాలి**
**- సి అండ్ ఎండి బలరామ్, డైరెక్టర్ డి.సత్యనారాయణరావు**




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - బొగ్గు ఉత్పత్తిలో ముఖ్య భాగమైన యంత్రాల పని సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకొని ఎప్పటికప్పుడు యంత్రాల పని తీరును తనిఖీ చేయాలని సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, డైరక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణరావు సూచించారు. మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో కార్పొరేట్ (ఈ అండ్ ఎం) విభాగాల జనరల్ మేనేజర్‌లతో యంత్రాల నిర్వహణ, ఉత్పత్తి, ఉత్పధకపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యంత్రాల పనితీరును ఎప్పటికప్పుడు తనిఖీ చేయుట ద్వారా నిర్వహణ ఖర్చులు తగ్గించుకొని ఉత్పత్తి వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చని, నూతన టెక్నాలజీని ఉపయోగించి బొగ్గు ఉత్పత్తిని కూడా పెంచాలని దీనికొరకు చేపట్టవలసిన చర్యలపై, అదే విధముగా పని ప్రదేశాలలో రక్షణ సూత్రాలను పాటించేలా చూడాలని అధికారులతో సుధీర్ఘముగా చర్చించారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలకు అనుగుణముగా బొగ్గు ఉత్పత్తి, థర్మల్, సోలార్ విధ్యుత్ ఉత్పత్తి పెంచుటకు తీసుకొనవలసిన చర్యలపై కూడా చర్చించారు. అన్ని (ఈ అండ్ ఎం) విభాగాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## మద్యం, నగదు అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

**- తహశీల్దార్ ముజాహిద్**

బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) - ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మద్యం, నగదు అక్రమంగా తరలిస్తే వాటిని స్వాధీనం చేసుకుని వారిపై చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ ముజాహిద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మోరంపల్లిబంజర గ్రామంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టి చెక్ పోస్ట్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల నిబంధన మేరకు రూ.50వేల కంటే మించి నగదు, మద్యం రవాణా చేస్తే వాటిని స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ముత్తయ్య, ఇరిగేషన్ ఏఈ పృథ్వీ, రెవెన్యూ, సిఆర్ పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## వైఎఫ్‌సిహెచ్‌ఎస్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సి విద్యార్థులకు సువర్ణ అవకాశం

**- వైఎఫ్‌సిహెచ్‌ఎస్ నిర్వాకులు తేజావత్ జానకి రామ్**



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) - మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2023-24 విద్యాసంవత్సరంలో పదవతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వైఎఫ్ సి హెచ్ఎస్(యూత్ ఫర్ కాంపిటీటివ్ అండ్ హెల్తీ సొసైటీ) ఆధ్వర్యంలో సూర్యం మెమోరియల్ అవార్డు కింద బహుమతులు అందించడం జరుగుతుందని వైఫ్ సి హెచ్ఎస్ నిర్వాహకులు తేజావత్ జానకిరామ్ ఎమంగళవారం తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ బహుమతి రూ.5వేలు, మూడవ బహుమతి రూ.2500 అందించడం జరుగుతుందని, ఇద్దరికి ఒకే మార్కులు వస్తే లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ఔఔఔ.ఎటఎష్ట్రం.ఱఅ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని, ఆ వివరాలను సేకరించి అర్హులైన వారికిపై చదువుల నిమిత్తం ఈ అవార్డుతో పాటు నగదు బహుమతి ఉంటుందని తెలిపారు. వీటితో పాటు మ్యాథ్స్, ఇంగ్లీష్ రెండు సబ్జెక్టుల అత్యధిక మార్కుల ఆధారంగా కన్సోలేషన్ కింద రూ.1000 ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సొసైటీ ద్వారా ప్రధానంగా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌లో భాగంగా ఈ అవార్డు, నగదు బహుమతులు అందించడం, యూత్ కు క్రికెట్ టోర్నమెంట్, రైతులకు వ్యవసాయ మెలకువలపై రైతుసెమినార్లు, ఆరోగ్యంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, పూర్తి వివరాలకు 9949111876, 9676939944లను సంప్రదించాలని కోరారు.

## కెఓసికి బదిలీపై వచ్చిన పిఓ శ్రీనివాస్

**- పిఓని సన్మానించిన బిసి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు**



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - టేకులపల్లి మండలం కోయగూడెం ఓపెనకాస్ట్‌లో ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఎస్‌విఎస్ఎన్ రాజు అధ్యక్షతన నూతన ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ పదవి భాధ్యతలు చేపట్టిన సందర్భంగా బీసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆఫీసర్స్, మేనేజర్ సుమన్, ఎస్ఓకెఎస్ఎన్ రాజు, జనరల్ షిఫ్ట్ ఇంచార్జ్‌లు రవికుమార్, శ్రీకాంత్, డబ్ల్యూఓ కృష్ణ, పిట్ కార్యదర్శి లీలకృష్ణ, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి, సర్వర్, రామస్వామి. షిఫ్ట్ ఇంచార్జు నాయకులు నజీర్ అహ్మద్, అశోక్, కిషోర్, శ్రీనివాస్, నవీన్, భూక్యా నాగేశ్వరావులు శాలువాతో సత్కరించారు.

## కనీస వేతనాలు తక్షణమే నిర్ణయించాలి

**- జీవో నెంబర్ 22 ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి**
**- కార్మిక శాఖ డైరెక్టర్‌కి ఏఐటీయుసి నాయకుల వినతి**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలను సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటియుసి ఆధ్వర్యంలో తెలంగాణ కార్మిక శాఖ డైరెక్టర్ యస్.క్రిష్ణఆదిత్యని కోరారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాదులోని కార్యాలయంలో కార్మికశాఖ డైరెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న నిత్యవసర వస్తువుల ధరలను పరిగణలోకి తీసుకొని, గత 16 సంవత్సరాల నుంచి వేతనాలను పెంచక పోవడం వల్ల జరిగిన నష్టాన్ని పరిగణలోకి తీసుకొని శాస్త్రీయంగా కనీస వేతనాలను నిర్ణయించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా విడుదల చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌లో పొందుపరిచిన వేతనాల ప్రతిపాదన సక్రమంగా లేదని, తక్షణమే దానిని ఉపసంహరించుకొని 2021 జూన్ నెలలో విడుదల చేసిన జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను చెల్లించాలని కోరారు. రాష్ట్రంలో పనిచేస్తున్న అనేక రంగాల కాంట్రాక్ట్ కార్మికులతో పాటు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు వేలాదిమంది పనిచేస్తున్నారని, అరకొర వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల వేతన సమస్యను పెండింగ్‌లో పెట్టకుండా గత సంవత్సరం అక్టోబర్ నెలలో హైకోర్టు తీర్పు కనుగుణంగా జీవో నెంబర్ 22న అమలు చేసి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత నోటిఫికేషన్‌లో ఉన్న అంశాలపై ఏఐటియుసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ తరపున అభ్యంతరాలను, ప్రతిపాదనలను కార్మికశాఖ డైరెక్టర్‌కి లిఖితపూర్వకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, గోదావరిఖని రీజియన్ నాయకులు ఎస్కే.గౌస్, శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు దొడ్డిపట్ల రవీందర్ పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీలకు తక్షణమే వేతనాలు చెల్లించాలి



చింతకాని సూర్య మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(బికేయంయు) ఖమ్మం జిల్లా సమితి అధ్యక్ష కార్యదర్శులు పగిడిపల్లి యేసు. తాటి వెంకటేశ్వర రావులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చింతకాని మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో ఉపాధి హామీ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతు ఉపాధి హామీ కూలీలకు గత నవంబర్ నెల నుండినేటివరకు వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం తక్షణమే బడ్జెట్ విడుదల చేసి కార్మికులందరినీ ఆదుకోవాలని కోరారు . చింతకాని మండలం బస్వాపురం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులు పరిశీలించగా. వేసవిలో పెరుగుతున్న ఎండల దృష్ట్యా పని ప్రదేశంలో కనీస వసతులు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు పని ప్రదేశంలో కనీసం ఫస్ట్ ఎయిడ్ కిట్లు కూడా లేవన్నారు గతంలో ఇచ్చినట్లుగా టెంట్లు. మంచినీళ్ల పనిముట్లకు వేతనం , వేసవి అలవెన్స్ పునరుద్దరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ ఈ కార్యక్రమంలో బుర్ర అంజయ్య. ఆవుల అశోక్. లక్ష్మయ్య. ఆవులు వీరయ్య. నాగలక్ష్మి. ఆవుల నాగమల్లమ్మ. చంద్రకాంతమ్మ .బుర్ర మంగమ్మ. కుక్కల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్, అంటూ వ్యాధుల పై అవగాహన




**రెడ్ రిబ్బన్ క్లబ్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్**

**ప్రముఖ సివిల్ సర్జన్ ప్రముఖ స్త్రీ వ్యాధి నిపుణులు . డా.కే ప్రసన్న జ్యోతి**

**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :** మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారంరెడ్ రిబ్బన్ క్లబ్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రముఖ సివిల్ సర్జన్, స్త్రీ వ్యాధి నిపుణులు డా. కే ప్రసన్న జ్యోతిచే విద్యార్థినీ విద్యార్థులకు సీజనల్, అంటూ వ్యాధుల పట్ల అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. ప్రసన్న జ్యోతి హెచ్ఐవి, ఇతర అంటువ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవటం మరియు నివారణ చర్యల గురించి వివరించారు. యుక్త వయసు అమ్మాయిలకు వచ్చే హార్మోన్ అసమతుల్యత, గైనిక్ సమస్యలు, రక్తహీనత, రోగనిరోధక శక్తి తగ్గుదల, మొదలగు విషయాలపై అవగాహన కల్పించడమే కాక విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు చక్కగా సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్ఎన్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ కె. రవి కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి సుజాత, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా. ఎస్ ఇందిర, ఎకనామిక్స్ అధ్యాపకురాలు జి అరుణ, అధ్యాపకులు డా. కే వీరన్న, ఎం శ్రీనివాసరావు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రమ దోపిడికి గురవ్వుతున్న మున్సిపల్ కార్మికులు

**శ్రమకు తగ్గ వేతనం ప్రభుత్వం అమలు చేయాలి**

**వేతనాలు,పి.ఎఫ్, ఇ.యస్.ఐ సమస్యలు పరిష్కరించక పోతే ఆందోళన తప్పదు.**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ %ఇ% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు**



**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :** మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురి చేస్తోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ %ఇ% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు ఆరోపించారు.మంగళవారం మధిర మున్సిపాలిటీ మేనేజర్ పి.రవిందర్ కు మున్సిపల్ కార్మికులతో కలిసి వారు వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ మధిర మున్సిపాల్టీలో అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా మున్సిపల్ కార్మికుల కష్టాలు ఉందన్నారు. నెలనెల వేతనాలు సక్రమంగా రాక పస్తులుంటూ పనులు చేస్తున్నారన్నారు. కార్మికుల వేతనాల నుండి ప్రతినెలా పి.ఎఫ్, ఇయస్ఐ పేరుతో సొమ్ము మినహాయిస్తున్నారు కానీ కార్మికులకు ఎటువంటి సమాచారం లేదని, ఇయస్ఐ గుర్తింపు కార్డులు అందించలేదని అనారోగ్య సమస్యలు వస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు బట్టలు, సబ్బులు,నూనెలు చెప్పులు విధిగా అందించాలని ఆదేశాలు ఉన్నా మధిర మునిసిపాలిటీలో అటువంటి ఏమి కార్మికులకు వర్తించడంలేదన్నారు. మున్సిపల్ కార్మికులు శ్రమ దోపిడీకి గురిఅవుతున్నారని శ్రమకు తగిన వేతనాలు ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. మధిర మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఏఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం సహించేది లేదని ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు చటారి నాగేంద్రం, పుల్లూరి నరేష్, గద్దల శ్రీకాంత్, చటారి కుమార్, ఎంద్రపల్లి చిన్న, చిలివేరు సురేష్, గద్దం మారతమ్మ, రుద్రారపు నాగమ్మ, గద్దల కుమారి, ఆర్. మారతమ్మ, జి. లక్ష్మి, కనకపుడి అనూ తదితరులు పాల్గొన్నా

# ఇంటింటికి యువజన కాంగ్రెస్ ప్రచారం

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :** మార్చి 26 2024:కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయ్ యాత్ర గురించి,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీ ల గురించి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుగులోతు సర్దార్ బాబు ఆధ్వర్యంలో గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి భావి ప్రధాన మంత్రిగా రాహుల్



గాంధీని చేయాలని సర్దార్ బాబు కోరుతున్నారు.అక్కినాపురం తండాలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వెంకటేష్, గణేష్, బాలకృష్ణ, బోజ్యా తదితరులు పాల్గొన్నారు.

# కోట మైసమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** కామేపల్లిమండలం కొత్త లింగాల గ్రామం శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం. సదరు దేవాలయం యొక్క హుండీలను శ్రీమతి. ఆర్. సమత పరిశీలకులు దేవాదాయశాఖ ఖమ్మం విభాగము గారి పర్యవేక్షణ లో తేది 26/03/2024 న నిర్వహణ అధికారి శ్రీనల్లమోతు శేషయ్యగారు, సమక్షంలో విప్పుట జరిగినది. సదరు హుండీలను విప్పగా రూ: 34655/- ముప్పై నాలుగు వేల ఆరువందల యాభై యైదు రూపాయలు మాత్రమే వచ్చినవి . ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ బదాటి వర ప్రసాద్, బాచిమంచి. పుల్లయ్య శర్మఅర్చకులు , సిబ్బంది, భక్తులు రామిరెడ్డి జగదీశ్ రెడ్డి గారు, జి.నర్సిరెడ్డి గారు, తోటకురి. శ్రీనివాసరావు , ఈ . శ్రీనివాసరావు , భావ్ సింగ్, జి.చైతన్య తదితరులు పాల్గొన్నారు

# మతిస్థిమితం లేని వ్యక్తిని అన్నం పౌండేషన్‌కు తరలింపు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జాతీయ రహదారి వంతెన కింద మతి స్థిమితం లే కుండా ఉంటున్న వ్యక్తి ని స్థానికులు అన్నం పౌండేషన్ కు అప్పగించారు. ఒంటిమీద బట్టలు లేకుండా … అక్కడక్కడ తిరిగి తిని పడేసిన ప్లేట్ల ను నాకుతూ జీవనం సాగిస్తున్నాడు.చూడటానికి భౌతికంగా భయంకరంగా ఉండటంతో ప్రజలు భయపడుతున్నారు.గత నెల రోజుల నుంచి వంతెన కింద ఉంటున్నాడు.ఈ విషయం ను స్థానికులు అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు కు సమాచారం అందించారు. ఈమేరకు మంగళవారం క్షేత్ర స్థాయి కి వచ్చి సదరు వ్యక్తి ని ట్రస్టు కు తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఎస్సై కోదేటాచు. కానిస్టేబుల్ చరణ్ సింగ్ గ్రామ పెద్దలు ఏటుకూరి రామారావు,జెర్రిపోతుల సత్యనారాయణ,గరిడేపల్లి రామారావు,జెర్రిపోతుల అంజిని తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## మండల ప్రాథమిక వైద్యాధికారి డా. వేముల స్రవంతి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** వేసవికాలం దృష్ట్యా ఎండల తీవ్రత పెరగడంతో రానున్న కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. వేముల స్రవంతి అన్నారు ఏప్రిల్, మే నెలలో ఎండలు మండుతాయని వడదెబ్బ తగలకుండా ఉండేందుకు వడదెబ్బ లక్షణాలను తెలుసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు పుట్టడం, మగత నిద్ర లేదా కలవరింతలు, ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి వంటి లక్షణాలు కనిపిస్తే వడదెబ్బ నివారణ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొబ్బరి నీళ్లు మజ్జిగ ద్రవపదార్థాలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలన్నారు. లేత వర్ణం తెలికైన కాటన్ దుస్తులను ధరించాలన్నారు రోజుకు 15 గ్లాసుల నీటిని త్రాగాలని, పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. శుభ్రంగా రెండు పూటలా స్నానం చేయాలన్నారు. భోజనం మితంగా తినాలని, ఎండ వేళల్లో ఇంటిపట్టునే ఉండాలని బయటకు వెళ్లాలంటే గొడుగు, టోపీ వంటివి తీసుకొని వెళ్లాలన్నారు. ఇంట్లో కిటికీలు తెలుసుకొని ఉంచుకోవాలన్నారు. ఫ్యాన్ వేసి ఇంట్లో చల్లగా ఉంచుకోవాలన్నారు.

# విప్పలమడకలోట్రాక్టర్ ట్రక్ చోరి

## పోలీసులకుఫిర్యాదుచేసినబాధితుడు



**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మండల పరిధిలోని విప్పలమడక గ్రామంలో ట్రాక్టర్ ట్రక్కు చోరీకి గురింది. దేవ భక్తిని అర్జున్ రావుకు చెందిన ట్రాక్టర్ టక్కును గుర్తు తెలియని దుండగులు అపహరించారు. విప్పల మడక గ్రామంలోని సోమలింగేశ్వర స్వామి దేవాలయం పక్కన మంచినీటి ట్యాంకుల సమీపంలో తన వియ్యంకుడు నాగేశ్వరరావుకు చెందిన స్థలంలో ఈనెల 22వ తేదీన అర్జున్ రావు తన ట్రాక్టర్ ప్రక్కును స్థలంలో ట్రాక్టర్ టక్ లేకపోవటంతో చోరీకి గురైందని గుర్తించారు గ్రామంలోని ట్రాక్టర్ యజమానులతో పాటు గ్రామస్తులను విచారించిన ఫలితం లేకపోయింది దీంతో బాధితుడు అర్జున్ రావు వైరా పోలీసులకు ఫిర్యాదు చేసినాడు చోరీకి గురి అయిన ట్రాక్టర్ ట్రక్కు విలువ 1,20,000 ఉంటుందని అంచనా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణ వేడుకలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండలంలోని గార్లపాడు బోనకల్ గ్రామాల్లో సోమవారం రాత్రి వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేద మంత్రాలతో స్వామి వారి కళ్యాణం జరిపించగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. బోనకల్లో కళ్యాణ మహోత్సవానికి జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ వచ్చి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మధుర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రావు, చేబ్రోలు మల్లికార్జునరావు, వేమూరి ప్రసాద్, గుండపనేని సుధాకర్ రావు, మోర్ల నరసింహారావు, యార్లగడ్డ చిన్న నరసింహ, తెలుకులపల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# బీబీసీ కెనాల్ వద్ద అంతరాష్ట్ర చెకోపోస్టు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** స్థానిక సినిమా థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెకోపోస్టును మంగళవారం అక్కడ నుంచి బీబీసీ కెనాల్ వద్దకు మార్చారు. అనంతరం వాహనాల తనిఖీలను తహసీల్దార్ పున్నం చందర్ పరిశీలించారు. ఆర్డీవో గణేష్ ఆదేశాల మేరకు చెకోపోస్టు ను మార్చినట్లు ఆయన తెలిపారు. వాహనాల తనిఖీని పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. వాహనాల తనిఖీల వివరాలను ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ లక్ష్మణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని కోరుతూ డిఆర్ డి.ఓ కు వినతి

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న సాంకేతిక సహాయకులు బి. ఎఫ్. టి లకు పెండింగ్ లో ఉన్న రెండు నెలల జీతాలను మంజూరు చేయాలని, ప్రతినెల 1వ తేదీనే జీతాలు చెల్లించాలని కోరుతూ ఖమ్మం జిల్లా సాంకేతిక సహాయకుల సంఘం అధ్యక్షులు పగిడిపల్లి మనోహర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్ ల ఆధ్వర్యంలో గౌరవ డి. ఆర్. డి. ఓ ఆర్ సన్యాసయ్య కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఓ స్పందిస్తూ మీ సమస్యల పరిస్కారం దిశగా కృషచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు షేక్ నజీర్, గౌరవ సలహాదారులు మద్దాలి శ్రీనివాస్, కోశాధికారి ఆదుర్తి రమేష్, ఉపాధ్యక్షులు దండాల నరసింహారెడ్డి, జాయింట్ సెక్రటరీ లు బి డేవిడ్ రాజు, ఎల్ నాగారత్నం (వాణి



),ప్రచార కార్యదర్శి లు సపావత్ నాగేశ్వర్రావు, కార్యవర్గ సభ్యులు పి విజయలక్ష్మి, వేల్పుల ముత్తయ్య, ఎన్ గోపాల్, ఏ సౌజన్య, సభ్యులు బంధం లక్ష్మినారాయణ, తుమ్మల ప్రవీణ్, ఉష, మమత, రాజు, చారి, హుస్సేన్, కుమార్, నాగేశ్వర్రావు,తదితరులు పాల్గొన్నారు.

# టౌన్షిప్ సంతకి పూర్వ వైభవం తేవాలి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి26) మండలంలోని కొత్తతండ గ్రామపంచాయతీ పరిధిలో గల స్టీల్ ప్లాంట్ హెచ్ సార్ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు సంత పై అధికారుల నిర్లక్ష్యంతో పేరుకుపోయిన చెత్తాచెదారం వివరాల్లో కెళితే ఉమ్మడి మాదారం గ్రామపంచాయతీ సంత నిర్వహణ చేస్తున్నటువంటి గ్రామపంచాయతీ నుంచి మాదారం స్టీల్ ప్లాంట్ వాళ్ళు ఆధీనంలోకి తీసుకొని సంతను డెవలప్ చేసి రేకుల షెడ్లతో ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పి ఇప్పుడు కనీసం సంత వైపు చూసే అధికారులు లేక చెత్తా చెదారంతో ఉండడంతో సంతకు వచ్చే వ్యాపారులు రాకపోవడంతో పరిసర ప్రాంతాల ప్రజలకి వినియోగదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది ఇప్పటికైనా స్టీల్ ప్లాంట్ అధికారులు సంతకి పునర్జీవనం కల్పించి సంత ఏర్పాట్లను చూసుకోవాల్సిన గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# చిన్న పల్లె సందు నుంచి ఢిల్లీకి ఎదిగిన దూదిపాళ్ల విజయకుమార్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లిమార్చి26) మండలంలోని కొత్త కమలాపురం అనే చిన్న పల్లె కుగ్రామం నుంచి ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గా(పీఆర్వో) దూదిపాళ్ల విజయ కుమార్ ఎదగడం అభినందనీయమని హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు.



హైదరాబాద్లో విజయ కుమార్ను మంగళవారం కలిసిన డాక్టర్ అశోక్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఆత్మీయ సన్మానం చేశారు. విజయ కుమార్ చిన్ననాటి నుండి చదువులో, ప్రజా సంబంధాలలో వినూత్నమైన పద్ధతిలో చురుకుగా ఉండేవాడని, ఈనాడు జర్నలిజం స్కూల్కు ఎంపికై ఆ సంస్థలో 17 ఏళ్ల పాటు వివిధ ప్రాంతాల్లో ఉప సంపాదకునిగా, స్టాఫ్ రిపోర్టర్గా పని చేశారని తెలిపారు. ఢిల్లీలో ఈనాడు అసిస్టెంట్ చీఫ్ రిపోర్టర్గా ఉన్న సమయంలో ముఖ్యమంత్రి గారికి పీఆర్వోగా నియామకం కావడం కొత్త కమలాపురం ప్రజలందరికీ సంతోష దాయకమని అన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం లో పాల్గొన్న మంత్రి తుమ్మల

**ఖమ్మం (సూర్య బ్యూరో) :** మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు తో కలిసి ఎం.పి అభ్యర్థి శ్రీ పట్నం సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ,డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి,టిపిసిసి జనరల్ సెక్రటరీలు నర్సారెడ్డి భూపతిరెడ్డి, కందాడి జ్యోత్స్న శివారెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి,టిపిసిసి అధికార ప్రతినిధి భవాని రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కే యం ప్రతాప్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మీ, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, పలు డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



# క్రీడాకారులకు అండగా మన యుగంధర్ అన్న

**ఖమ్మం,(సూర్య బ్యూరో) :** నగరం లోని 51 వ డివిజన్ ప్రాంత నివాసి ఐనా బత్తుల శ్రీను బెంగుళూర్ లో శ్రీకంటిరవా అథ్లెటిక్ స్టేడియంలో 2024 మార్చి 24 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు జరిగిన 6వ ఇండియన్ ఓపెన్ పారా అథ్లెటిక్ ఛాంపియన్షిప్ - 2024 పోటీలలో పాల్గొనడానికి ఆర్థిక సహాయం కోసం డాక్టర్ తుమ్మల యుగంధర్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి తగిన సహాయం చేసి విజయంతో తిరిగిరా అని ఆశీర్వదించారు. బత్తుల శ్రీను ఆ పోటీలలో ఎఫ్ -35 విభాగం లో షాట్ పుట్ లో సిల్వర్ మెడల్ సాధించారు. తన విజయానికి సహకరించిన డాక్టర్ తుమ్మల యుగంధర్ కి ఎంతో ఋణపడి ఉంటానని బత్తుల శ్రీను కృతజ్ఞతలు తెలిపారు.



## దమ్మపేట బస్టాండ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

– బస్టాండులోనికి బస్సులు రావడానికి కృషి చేస్తా...





దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – 30 సంవత్సరాల క్రితం దమ్మపేటలో ప్రారంభోత్సవం జరుపుకొని, బస్సులు రాక విలువిల పోతున్న బస్టాండ్‌ను అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందలపల్లి నుండి వెళ్లే ప్రతి బస్సు దమ్మపేట బస్టాండ్ లోనికి వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఈ క్రమంలోనే బస్టాండ్‌లోనికి బస్సులు రాకపోవడంతో పట్టణ ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఈ విషయం ఎన్నికలకు ముందే తన దృష్టికి వచ్చిందన్నారు. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని ఆర్టీసీ అధికారులతో ఇప్పటికే చర్చించానన్నారు. దమ్మపేటకు అన్ని బస్సులు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ దిశలోనే బస్టాండ్ ఆవరణంలో పెట్రోల్ బంకును కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆర్టీసీ సంస్థ మనుగడ కోసం సంబంధిత అధికారులు ఆర్టీసీకి లాభదాయక వనరులను ఏర్పాటు చేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, యువజన నాయకుడు చామర్తి గోపి శాస్త్రీ, పట్టణ నాయకుడు పగడాల రాంబాబు,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ, కక్కిరాల రమేష్, సూరిబాబు, పసుమర్తి వీరరాఘవులు, జెట్టి వెంకటేశ్వరరావు, రొయ్యల కుమార్, పాల్గొన్నారు.

## ప్రతిభ చూపించిన ఈఎంఆర్ఎస్ విద్యార్థి



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ఈఎంఆర్ఎస్ టేకులపల్లి విద్యార్థి సిహెచ్ యోగేంద్రప్రణీత్ 8వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ భద్రాది కొత్తగూడెం టీం తరపున బాధ్యత వహించి నల్లగొండ జిల్లాలోని ఆలేరు మండలంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో అత్యున్నత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయస్థాయిలో ఎన్నికైనఈఎంఆర్ఎస్ టేకులపల్లి విద్యార్థి సిహెచ్ యోగేంద్ర ప్రణీత్ అనే విద్యార్థిని ప్రిన్సిపాల్ కే.భద్రయ్య కోచ్ మహేష్, ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా ఈ నెల 28 నుంచి జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో తెలంగాణ టీం తరపున పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ భద్రయ్య తెలిపారు.

## బిజెపిని నిలువరించేది కమ్యూనిస్టులే

- మోడీని గద్దెదింపే లక్ష్యంతో కార్యకర్తలు పనిచేయాలి
- ఖమ్మం, మహబూబాబాద్ స్థానాల్లో బిజెపియేతర అభ్యర్థులదే విజయం
- సార్వత్రిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంకావాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్రంలో బిజెపి అడుగుపెట్టకుండా నిలువరించే సత్తా కమ్యూనిస్టులకె ఉందని, సిట్టింగ్ స్థానాల్లోనూ బిజెపి అభ్యర్థులు గెలవకుండా ప్రజలను చైతన్యవంతం చేసి అడ్డుకొని తీరుతామని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం పాల్వంచ చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. పదేళ్ల మోడీపాలన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడంతోనే సాగిందన్నారు. కులాలు, మతాలమధ్య చిచ్చుపెడుతూ పబ్బం కదుపుతున్నారన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని, దేశంలో ఉన్నవాడు మరింత ఉన్నవాడుగా మారుతుండగా పేదలు మరింత పేదలుగా, కనీసం రెండు పూటలా తిండి తినలేని దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. మోడీని గద్దెదింపే లక్ష్యంతో కార్యకర్తలు పనిచేయాలని, ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మోడీ పాలనలో తెలంగాణకు అడుగడుగునా అన్యాయం జరుగుతోందని, బిజెపి పాలిత, యుపిఎ అనుకూల రాష్ట్రాలకు దోచిపెడుతూ తెలంగాణ పట్ల వివక్షత ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. రాజ్యాంగ పరమైన పాలన సాగాలి కానీ సొంత ఎజెండాను ప్రజలపై రుద్ది పరిపాలిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. దేశంలో ధరలు నానాటికీ పైపైకి పోతున్నాయని, వాటిని అదుపుచేయడంలో మోడి విఫలమయ్యారన్నారు. ఖమ్మం, మహబూబాబాద్ స్థానాల్లో బిజెపియేతర అభ్యర్థులదేనీ విజయాన్ని, సార్వత్రిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలినీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్ పాష, కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు డీ.శేషయ్య, వీశంశెట్టి పూర్ణచంద్రరావు, అడ్డుమల్లి సాయిబాబా, వాసిరెడ్డి మురళి, జీ.వీరస్వామి, భూక్యా దసురు, వట్టికొండ మల్లికార్జున్, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ.పద్మజ, జీ.నగేష్, వీ.కొండలరావు, కంచర్ల జమలయ్య, లక్ష్మీపతి, కుమారి హనుమంతరావు, రాములు, భూక్యా శ్రీను, మునిగడప వెంకటేశ్వర్లు, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సంతాన వేణుగోపాల స్వామి కల్యాణం

– టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, పాక్స్ చైర్మన్ లేళ్ళ వెంకటరెడ్డి



జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలోని కాకర్ల గ్రామంలో స్వయంభుగా కొలువై ఉన్న శ్రీ రుక్మిణీ సహిత సంతాన వేణుగోపాల స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారి కల్యాణ వేడుకలను తిలకించేందుకు ఉదయం నుంచే మండల పరిసర ప్రాంత గ్రామాల భక్తులు అధికసంఖ్యలో ఆలయం వద్దకు చేరుకున్న భక్తుల సమక్షంలో ఆలయ అర్చకుల మంత్రోచ్ఛారణ నడుమ సుప్రభాత సేవ, మంగళ తోరణ కార్యక్రమాలను ఆలయ కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, జూలూరుపాడు పాక్స్ చైర్మన్ లేళ్ళ వెంకటరెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



## వివిధ రకాల పంటలపై, యాజమాన్య పద్ధతులపై శిక్షణా


– రైతులు రైతు నేస్తం కార్యక్రమం



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – దమ్మపేట మండలం నుంచి రైతులు రైతు నేస్తం కార్యక్రమానికి దృశ్య శ్రావణ మాధ్యం ద్వారా ములకలపల్లి రైతు వేదికలో హాజరయ్యారు. ఈ రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రతి మంగళవారం రైతు వేదిక నందు జరుగు దృశ్య శ్రావణ కార్యక్రమం ద్వారా రైతులు అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు కలిసి పాల్గొని వివిధ రకాల పంటలపై యాజమాన్య పద్ధతులపై శిక్షణా, అవగాహన కార్యక్రమం జరుగుతుంది. ప్రస్తుతం సాగవుతున్న యాసంగి వరి పంటపై సమగ్ర సస్యరక్షణ అదేవిధంగా పంట కోత తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, వ్యవసాయంలో డ్రోన్ యంత్ర పరికర వినియోగం గురించి శాస్త్రవేత్తల ద్వారా శిక్షణ తీసుకున్నారు. ఈ రైతు నేస్తం కార్యక్రమంలో డాక్టర్ ఎం.గోవర్ధన్, ప్రధాన శాస్త్రవేత్త ఆగ్రానమీ రాజేంద్రనగర్, ఎస్.రామగోపాల్వర్మ కీటక శాస్త్రం వరి పరిశోధన సంస్థ రాజేంద్రనగర్, వ్యవసాయ సహాయ సంచాలకులు అశ్వరావుపేట డివిజన్ శ్రీమతి అఫ్జల్ బేగం డివిజన్ నందు వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు దమ్మపేట ఎంపీపీ సోయం ప్రసాద్ ఆదర్శ రైతులు కాసాని నాగప్రసాద్, బుద్దె కోటేశ్వరరావు, చిన్నంశెట్టి యుగంధర్, ఆళ్ల వెంకటేశ్వరరావు, సంగం పోతురాజు, రావుల వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతారావు, చిన్నంశెట్టి గోపి, చిన్నంశెట్టి రమేష్, చిన్నంశెట్టి సత్యనారాయణ, పానకాల సత్యనారాయణ, భాష, తొట్టిపంపు, దమ్మపేట గ్రామాల రైతులు, పాల్గొన్నారు.

# పాయపూర్ చెరువుకు పాస్ బుక్లు

## 50 ఎకరాలకు పాస్ బుక్లు.. దర్జాగా ధరణిలో..



**కల్లూరు మార్చి26(సూర్య న్యూస్) :** తల్లి లాంటి చెరువుకు కడుపుకోత. ఒకడు అమ్ముతాడు, ఒకడు కబ్జా చేస్తాడు. కొందరి అండదండలతో ఒకడు తనకు నచ్చినట్లు తవ్వుతాడు. అక్రమార్కుల బంధీలో ఉన్న చెరువులు ఇలా.. అనేక మోసాలకు పాల్పడుతున్న ఎవరికి చెప్పుకోలేని చెరువుల దీనగాదా.... ! గతంలో చెరువులు, కుంటలు స్థలాలు కబ్జామాటున దాగి ఉన్నాయని, ఆలోచన చేసి చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టారు. 2014 తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే మిషన్ కాకతీయ ద్వారా ఒక్క నీటి చుక్క వృధా కాకుండా చెరువులు నిండుకుండలా తలపించేలా, వ్యవసాయం ఒక పండుగ చేయాలని సంకల్పంతో కోట్లాది రూపాయలు వెచ్చించి చెరువులకు మరమ్మత్తులు చేపట్టారు. దీంతోపాటు చెరువులను కాపాడుకొనే ప్రయత్నం కూడా చేశారు, చెరువులు జలకళ గా మారడంతో సుమారు ఎకరం 20 లక్షల నుండి 30 లక్షల రూపాయలు ధర పలకడంతో, అలాంటి సమయంలో ఇదే అదునుగా భావించిన కొందరు అక్రమార్కులు చెరువులను, కుంటలను కబ్జా చేయడం ప్రారంభించారు. అప్పటినుండి వారి కబంధహస్తాల్లో ఉన్నాయి. చెరువులను పట్టించుకునే నాధుడు లేకపోవడంతో, నిండుకుండలా ఉండే చెరువులు, కుంటలు జలకల తప్పి చెరువులు, కుంటలు కుషించిపోతున్నాయి .కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు పలుకుబడి ఉన్న వారి అండదండలతో అక్రమార్కులు వారి ఆధీనంలోకి తెచ్చుకుని రెచ్చిపోతున్నారు. కల్లూరు మండల పరిధిలో ఏదో ఒకచోట ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతూనే ఉన్నాయి.ఇలాంటి అక్రమాలు వెలుగులోకి వచ్చిన అధికారులు చర్యలు తీసుకుంటున్నామంటూనే చేతులు దులుపుకోవడం తోనే సరిపోతుంది. వివరాలు ఇలా ఉన్నాయి.... మండల పరిధిలో పాయపూర్ గ్రామంలో ఉన్న పెద్ద చెరువు సుమారు 80 ఎకరాలు పైబడి విస్తీర్ణం కలిగి ఉన్న చెరువు అని గ్రామ ప్రజలు తెలిపారు. అ చెరువులో సగ భాగం పైనే ఉన్న సర్వేనెంబర్ 242 లో 50.07 ఎకరాలకు కొంతమంది అక్రమార్కులు తప్పుడు దృవపత్రాలు సృష్టించి పాసుబుక్కులు చేయించుకున్న ఘటన ఆలస్యంగా వెలుగు రావడంతో మండలంలో ఎక్కడ చూసినా చర్చ జోరుగా సాగుతుంది. అధికారులు పాసుబుక్కులు చేసే సమయంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే అక్రమాలకు తెరలేపినట్లు తెలుస్తుంది.భూమి ఉండి పాస్ బుక్కులు కావడం లేదని చాలామంది రైతులు సంవత్సరాలు తరబడి కార్యాలయంల చుట్టూ తిరుగుతున్న పట్టించుకునేవారు లేరనే ఆరోపణలు చేయడం విన్నాం.అయితే అందుకు విరుద్ధంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి చేయవలసిన చేయకుండా, చేయరానివి కూడా చేసి ఏకంగా చెరువుకే పాసుబుక్కులు ఇచ్చిన ఘనుల పనితీరు చూస్తే ముక్కున వేలు వేసుకోవాల్సిందే.

**చెరువులో దొంగలు పడ్డారు**

పెద్ద ఎత్తున చెరువు ఆక్రమ గురై కృషించిపోతున్నవి. రెవెన్యూ,



నీటిపారుల శాఖ అధికారులు కలిసి చెరువులు సరిహద్దులు పరిశీలిస్తే చెరువులు ఎంత ఆక్రమ గురైంది ఎవరెవరు సాగు చేస్తున్నారు, ఆక్రమణ చేసుకోవడంతో పాటు రెవెన్యూ రికార్డులలో భూములు ఎవరు ఎక్కించుకున్నారు అనేది స్పష్టంగా తెలుస్తుంది. గ్రామాల్లో కొందరు పలుకుబడిని అడ్డుపెట్టుకొని భూములు ఆక్రమించుకున్నారని ఆరోపణలు కూడా లేకపోలేదు, పాయపూర్ పెద్ద చెరువులో కొంతమంది వ్యక్తులు సోభాబులు మొక్కలు వేసి కబ్జాకు తెర లేపడంతో, గ్రామ చెరువుకు సంబంధించిన సభ్యులు అడ్డుకోవడంతో వివాదం చెలరేగింది. విషయం తెలుసుకున్న అధికారులు రంగ ప్రవేశం చేసి సొబబుల మొక్కలు వేయకుండా నిలిపివేసిన ఘటన కూడా చోటుచేసుకుంది. గ్రామాల్లో ఏం జరుగుతుందో కూడా తెలుసుకోలేని పరిస్థితిలో రెవెన్యూ ఉద్యోగులు పనిచేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు .ఈ విధముగా ఎవరికి వారే భూకబ్జాలకు పాల్పడుతున్నారు,చెఱువు లు అన్యాక్రాంతమైపోతున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. అడ్డుకట్ట వేయవలసిన అధికారులు అక్రమార్కులు ఇచ్చే తాయిలాలుకు కక్కుర్తి పడి చెరువులు వారికి కట్టబెట్టడం ఎంతవరకు సమంజసం అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**తహసీల్దార్ వివరణ**

చెరువుకు పాస్ పుస్తకాలు కబ్జాలకు పై తాసిల్దార్ ఏమన్నారంటే చెరువులో సోభాబులు మొక్కలు వేస్తున్నప్పుడు గ్రామ ప్రజలు నా దృష్టికి తీసుకు రావడంతో వెంటనే చెరువును పరిశీలించి ఆ మొక్కలు వేయకుండా అడ్డుకున్నామని చెరువు పాస్ పుస్తక%శీ%లు సంగతి నాకు తెలియదని వెంటనే పరిశీలిస్తానని తెలిపారు. చెరువులు, కుంటలు ఆక్రమణలు,కబ్జా చేయడం తీవ్రమైన నేరమని, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు ఘన స్వాగతం పలికిన బీజేపీ నాయకులు







**దేశవ్యాప్తంగా మరోసారి మోడీ పరిపాలన రావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారు**

**బి.జే.పి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు**

**ఖమ్మం సూర్య బ్యూరో:** భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనస్వాగతం పలికారు. హైదరాబాదు నుంచి వచ్చిన ఆయనకు నాయకన్ గూడెం దగ్గర ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి కార్లలో ర్యాలీగా ఖమ్మం కాల్వఒడ్డు వద్దకు చేరుకోగానే వందలాది యువ కార్యకర్తలు బైక్ ర్యాలీ తో స్వాగతం పలికారు. జై శ్రీ రామ్, జై మోడీ, జై వినోద్ రావు అనే నినాదాలతో ఖమ్మం మార్మోగింది. మయూరి సెంటర్జ జెడ్ పి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేశారు. అనంతరం బీజేపీ కార్యాలయంలో క్లస్టర్ కన్వీనర్ ధర్మారావు మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా పోరాడతామని అన్నారు. ఖమ్మం పార్లమెంటును కూడా గెలిచి మోడీ సర్కార్లో 400 సీట్లలో ఖమ్మం సీటు కూడా ఉండేటట్లు గెలుస్తామని ధీమా జిల్లా అధ్యక్షుడు గెల్లా సత్యనారాయణ వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మరొక్కసారి నరేంద్ర మోడీ పరిపాలన రావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారని ఈ సందర్భంగా వినోద్ రావు అన్నారు. దేశ వ్యాప్తంగా మోడీ ప్రభంజనం తెలంగాణలో కూడా స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఈ సారి ఖమ్మంలో కమలవికాసం తథ్యం అన్నారు. ఖమ్మంలో కూడా ఏ పల్లెకి పట్టణానికి వెళ్లిన ఎక్కడికి వెళ్ళినా ప్రజలు, యువత మహిళలు, రైతులు రైతు కూలీలు భాజపా, మోడీలకు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. ఖమ్మం పార్లమెంటులో భాజపాన్ని గెలిపించాలని ప్రజలు ఎంతో ఆత్రుతతో ఉత్సాహంతో ఉన్నారని పేర్కొన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అధిష్టానం ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జాతీయ నాయకులు సుధాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ధర్మా రావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యాం రాథోడ్, నున్న రవి, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావ కిరణ్, ఎస్టీ మర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్, వేణు గోపాల రెడ్డి కొవ్వూరు నాగేశ్వరావు దుద్దుకురి వెంకటేశ్వర్లు మండదపు ప్రభాకర్ రెడ్డి,మరుతి ప్రసాద్ జిల్లా నాయకులు మంద సరస్వతి, వేల్పుల సుధాకర్, బోయినపల్లి చంద్రశేఖర్, పిల్లలమర్రి వెంకట్, రాజ్పుట్ భద్రం, కుమిలి శ్రీను, పొట్లపల్లి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.





## యస్.బి.ఐ.టి.లో ప్రారంభమైన ఐదు రోజుల ఐడియాథన్ వర్క్ షాప్



సృజనాత్మకతతోనే మానవ మనుగడ సాధ్య మవుతుం దని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. వ ం ం గ ళ వా ర ం కళాశాలలో ఐడియాథన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన జి. కృష్ణ మాట్లాడుతూ మారుతున్న సమాజంలో మానవజాతి అభివృద్ధి చెందాలంటే సృజనాత్మకత అవసరమని, అందుకు అవసరమైన సూచనలను వారు ఈ సందర్భంగా విద్యార్థులతో పంచుకున్నారు. ఆర్ ఐవో వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వర్క్ షాప్ ఐదు రోజుల పాటు జరుగుతుందని, ఈ వర్క్ షాప్ లో విద్యార్థుల ఆలోచనలకు ఒక రూపాన్ని ఇచ్చి, ఒక మంచి నమూనాగా తీర్చడం పై పూర్తి అవగాహన కలుగుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. విద్యతో పాటుగా ఇటువంటి వర్క్ షాప్ల నిర్వహించడం వల్ల విద్యార్థులు ఆలోచనలకు పదును పెట్టినట్లు అవుతుందని, క్రొత్త స్టార్టప్స్కు పునాదిగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్ వంటి ఆధునిక కోర్సుతో ఉద్యోగాలలో వేటు పడుతున్న ఈ తరుణంలో విద్యార్థులు కొత్త ఆలోచనలతో ఉండకపోతే భవిష్యత్తు ప్రశ్నర్ధకంగా మారుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్కుమార్ తెలిపారు. ఈ వర్క్ షాప్ ముగిసే సమయానికి విద్యార్థులలో ఉన్న ఆలోచనలను ఆచరణలో పెట్టి చివరి రోజు ఎక్స్పో నిర్వహిస్తామని వారు తెలిపారు. వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ మరియు విజేతలకు బహుమతులు అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఐవో సి.ఈ.ఒ. ఎన్. కార్తిక్, ఎన్. శ్రీకాంత్ వారి సిబ్బందితో పాటుగా కళాశాల యిన్నోవేషన్ సెల్ ఇన్ చార్జిలు డా॥యన్. శ్రీనివాసరావు, డా॥ స్ఫూర్తి, డా॥ మెర్లిన్ లిండా, డా॥ సుధీర్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా॥ కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా॥ జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.